ఆర్‌బిఐ/2006-07/173

డిబిఒడి. నెం. ఎల్ఇజి. బిసి.42/09-07-005/2006-07

అన్ని షెడ్యూల్డ్ వాణిజ్య బ్యాంకులకు,

(ఆర్.ఆర్.బిలు మినహాయించి)

ఆర్యా,

## వినియోగదారులకు అందించే సేవ-డిమాండు డ్రాఫ్టు నకలు జారీ

మాచే జారీ చేయబడిన ప్రకటన పత్రం డిబిఒడి. నెం. బిసి. 147/09-07-007/99-2000 తేది. మార్చి 9, 2000 ద్వారా వినియోగదారు అభ్యర్థనను అందుకున్న ఒక పక్షం రోజుల వ్యవధి లోపుగా నకలు డిమాండు డ్రాఫ్టును జారీ చేయవలసిందిగా బ్యాంకులకు సూచన చేయడమైనది. ఈ నిర్ణీత కాల వ్యవధి మించి ఆలస్యం జరిగినట్లైతే, అంతే కాలవ్యవధి కలిగిన ఫిక్సడ్ డిపాజిట్లపై బ్యాంకు చెల్లించే రేటు ప్రకారం వడ్డీని వినియోగదారునికి ఆలస్యం జరిగినందుకు పరిహారంగా చెల్లించవలసిందిగా సూచించడం జరిగింది.

2. పైన పేర్కొన్న ప్రకటన పత్రంలో "వినియోగదారు" అన్న పద వినియోగాన్ని దృష్టిలో ఉంచుకొని, బ్యాంకులు పదిహేను రోజుల కాలవ్యవధిలోపల నకలు డిమాండు డ్రాఫ్టును కొనుగోలుదారు మాత్రమే లబ్ధిదారుకు మాత్రమే, లేదా కొనుగోలు దారు, లబ్దిదారులు కాక, ఆ డ్రాఫ్టును కలిగి ఉన్న మరి ఏ ఇతర వ్యక్తికైనా కూడా జారీ చేయవలసిన అవసరం ఉందా? అనే అంశంకు సంబంధించిన సందేహాలు రేకెత్తే అవకాశం ఉంది.

3. ఈ సందర్భంలో, నకిలీ డిమాండు డ్రాఫ్టును జారీ చేసే అంశానికి సంబంధించి, మాచే జారీ చేయబడిన ప్రకటన పత్రం తేది మార్చి 9, 2000 ద్వారా, డ్రాఫ్టు కొనుగోలు దారు కానీ, లబ్ధిదారుకానీ, కోరుతూ అభ్యర్థన చేసుకొన్న మీదట, వారికి మాత్రమే నకలు డిమాండు డ్రాఫ్టు జారీ చేయబడుతుందని, మూడవ వ్యక్తికి ఈ అంశం వర్తింప జేయబడదని మేము వివరణను తెలియజేయడం జరిగింది.

4. ఈ లేఖ అందినట్లుగా తెలియజేయండి.

మీ విశ్వాస పాత్రుడు

(ప్రశాంత్ శరణ్ )

ఛీఫ్ జనరల్ మేనేజర్ ఇన్‌ఛార్జి